

# ఐవీఎఫ్‌లో సరికొత్త విప్లవం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

## తొలిసారిగా మాతృశ్రీ ఫెర్టిలిటీ సెంటర్‌లో ఏర్పాటు

కరెంట్, కంప్యూటర్, ఇంటర్‌నెట్, ఫోన్... ఇలా ఎన్నో రకాల ఆవిష్కరణలు, మరెన్నో రకాల సాంకేతిక మార్పులు... ఈ క్రమంలో మనిషి జీవితంలో ఎన్నో ఊహించని మార్పులు తీసుకొచ్చాయి. మానవ జీవితాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి... కానీ ఇప్పుడు రాబోతున్న ఆవిష్కరణలు మాత్రం వీటన్నింటింటికీ అతీతమైందనే చెప్పాలి. ఇది మాటలకు అందనిది, హద్దుల్లేనిది.. అదే ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) 'కృత్రిమ మేథ'. అది ఇప్పుడు ఏ స్థాయికి చేరిందంటే మనిషి పుట్టుకను నిర్ధారించే స్థాయికి చేరింది. అందుకే ఖమ్మంలోని ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రంగా విరాజిల్లుతున్న మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రం ఆధ్వర్యంలో తొలిసారిగా మాతృశ్రీ ఫెర్టిలిటీ సెంటర్‌లో సంతానం కోసం వచ్చే దంపతులకు నూటికి తొంబై శాతం పైగా సక్సెస్ రేట్ సాధించేందుకు గాను 'ఏఐ'ని ప్రవేశపెడుతున్నామని ప్రముఖ సంతాన సాఫల్య నిపుణురాలు డా. ఎం.నీరజ కెరటం మీడియాకు వెల్లడించారు. తద్వారా సంతానం కలుగక పోవడానికి ప్రధాన కారణం..? ఒక వేళ పాజిటివ్ వస్తే ఎప్పుడు ఎలాంటి పరిస్థితులు న్నాయా తెలుసుకుని సులభమైన పద్దతుల్లో సంతాన సాఫల్య కేంద్రం నిర్వహించాలన్న ఆశయంతో ఏఐని సాంకేతికత జోడించి అమలులోకి తీసుకొచ్చారు.

ఖమ్మం బ్యూరో్,ఫిబ్రవరి10(కెరటం న్యూస్)

**మాతృశ్రీలో ఇక ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ సేవలు..**

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల రాష్ట్రాల నుండి సైతం సంతానం కోసం తమ వద్దకు వచ్చిన అనేక మందికి సంతాన భాగ్యం కలిగించిన మాతృశ్రీ ఫెర్టిలిటీ సెంటర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. రాబోవు కాలంలో సంతానం లేక కుమిలిపోతున్న మరింత మంది జీవితాల్లో వెలుగులు పంచాలని ఏఐ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ముఖ్యంగా ఐవీఎఫ్‌లో ఐయూఐ, ఐవీఎఫ్, ఐసీఎస్ఐ తదితర పద్దతుల్లో సంతానం కలిగేలా డాక్టర్లు కృషి చేస్తారు. కానీ ఇకనుండి డాక్టర్లు చేసే వైద్య పరీక్షల్లో మరింతగా సక్సెస్ రేటును నమోదు చేసేందుకు గాను ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ సమర్దవంతంగా గైడ్ చేస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది ఐవీఎఫ్ రంగంలో ఒక పెద్ద ప్రభంజనమనే చెప్పాల్సి ఉందని డా.నీరజ కెరటం మీడియాకు స్పష్టం చేశారు.

**సంతానం కోరుకునే దంపతులకు చక్కని మార్గం..**

- **సంతాన సాఫల్యతలో సక్సెస్ రేట్‌కు చక్కని మార్గం**
- **ఏఐతో అత్యాధునిక వైద్య సేవలు..**
- **డా.నీరజ, సంతాన వైద్య నిపుణులు**

భవిష్యత్తు అంతా ఏఐ(కృత్రిమ మేథ) పైనే ఆధారపడి ఉందనేది మనకు తెలిసిందే. వాస్తవానికి ఏఐ అనేది ఒక రకమైన కంప్యూటర్ ప్రోగ్రాం. మనం బయటి ప్రపంచాన్ని చూసి ఎలా నేర్చుకుంటున్నామో అలాగే నేర్చుకుని ఆలోచించగలిగే ఒక కంప్యూటర్ ప్రోగ్రాం. ఐవీఎఫ్ పద్ధతుల్లో భాగంగా పురుషుల్లో వీర్యకణాల గురించి సమగ్ర విశ్లేషణ, మహిళల్లో ఉండాల్సిన అండాల గురించి ఇక నుండి మరింత మందికి పూర్తి స్థాయిలో హై అడాన్స్ పద్ధతుల్లో సంతాన భాగ్యం కలిగించేలా ఏర్పాటు చేశారు. అత్యధిక సక్సెస్ రేట్ సాధించడం కోసమే అత్యాధునిక ఏఐని తీసుకొచ్చినట్టు డా.నీరజ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను నేరుగా పేషెంట్లకు వాట్సాప్ సందేశాలు ద్వారా పంపిస్తారు. పేషెంట్లు వారి స్టేటస్‌ను వారి ఫోన్లలోనే తెలుసుకుంటూ జాగ్రత్తలు తీసుకుంటూ వారి కలలను సాకారం చేసుకోవచ్చు.

### సంతాన సాఫల్యతలో మాతృశ్రీ ప్రత్యేకం..



సంతాన సాఫల్యతలో ఇప్పటికే అనేక మందికి సంతాన భాగం కలిగించి.. తిరుగులేని రికార్డును సాధించి ముందుకెళుతున్న మాతృశ్రీ తాజాగా మరో నూతనాధ్యాయానికి నాంది పలకడం గొప్పవిషయ మనే చెప్పాలి. ఏఐ (కృత్రిమ మేధ)పైనే ప్రస్తుతం ఎక్కడయినా ఇదే ట్రెండ్ నడుస్తోంది. సంతాన సాఫల్య కేంద్రంలో ఇలాంటి ఆవిష్కరణలు సరికొత్తగా అద్భుతమైన ఫలితాలు అందిస్తున్నాయి. మాతృశ్రీ ఫెర్టిలిటీ సెంటర్‌కు వచ్చే వారు ఆనందంగా పండంటి బిడ్డతో ఇండ్లకు వెళ్లేలా వారి సంతోషమే మా సంతోషమని భావించి ఖరీదైనప్ప టికీ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌ను ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

**- డా. నీరజ, సంతాన సాఫల్య కేంద్రం వైద్యులు**